
# కౌగిలం ప్రతి

చెల్లూరి సీతారామేశ్వరరావు



ఏ దేశ చరిత్ర చూసినా ఏముంది గర్వ కారణమని ప్రశ్నించాడు శ్రీ శ్రీ. అలాగే ఏ కుటుంబం చరిత్ర పరిశీలించినా ఏముంటుంది గర్వకారణం? బాగుపడని సంసారాల్లో కన్నీళ్ళు. బాగుపడిన వాటిలో కావేషాలూ. రెండూ అశాంతికి హేతువులే. కాలమనే పునాదుల మీద నిలచిన ఈ పురాతనమైన సత్రంలో వచ్చేపోయే వారు సృష్టించే చరిత్రలు భిన్నత్వం కలవయినా వాటిలో ఏకత్వం కూడ వుంటుంది. చరిత్రకున్న సహజగుణం పునరావృతం కావడం!

వరూధినీ సినీహౌస్ వెనక సందులో వున్న ఆకుపచ్చని మేడలో. ఇల్లుకట్టి చూడలేని వారెందరో "కాపురముంటున్నారు. రెండో అంతస్థు మొదటి వాటాలో..........

చిన్నా నిద్రకళ్ళతో తెలుగుపాఠం చదువుతున్నాడు. ఓ కన్నుతో అప్పుడప్పుడు తల్లిని వులిక్కిపడి చూస్తున్నాడు. విశాలి సీరియల్ చదువుకుంటోంది.

తల్లి గమనించడంలేదని స్పష్టంగా తెలిశాక చిన్నా గోడకి జార్లపడి కళ్ళు మూసుకున్నాడు. ఎనిమిది కాకపోయినా నిద్రాదేవి వాడి మీద ప్రేమగా వాలిపోయింది.

కొన్ని క్షణాల్లో రామానుజం వచ్చాడు. చొక్కా విప్పుకుంటూ చూశాడు. చిన్నా ఒరిగి నిద్రపోతున్నాడు. ఓ మొట్టికాయ వేసి "యిదేనా చదువు?" అని గద్దించాడు.

రాలేదన్నారు, గోదాదేవిగారు" కూర కలుపుకుంటూ చిరాకుపడిపోయాడు.

"బీరువానిండా వున్న చీరల్లో ఏది కట్టుకోవాలో తెలియక ఆగిపోయాను."

అందులోని ఎత్తిపొడుపు తెలియదా రామానుజానికి? ఆరేళ్ళనుంచి సంసారంలోని సరిగమలు వింటూనే వున్నాడు. కోపం తెచ్చుకోవడం ఆపాడు.

విశాలి మాటలకర్థం తను చవట. పెళ్ళానికి మంచి చీరలు కొనివ్వలేని అప్రయోజకుడు. దాంతో ఆవేశం ఎగిసింది. పాత సంప్రదాయాల్లో కళ్ళు తెరిచినా రామానుజానికి భార్య విమర్శించడం గొప్పతిరుగుబాటు.

"లేవకన్నా ఏడుపే మన సుఖానికి."

చిన్నా ఏడుస్తూనే పాఠం అందుకున్నాడు.

రామానుజం లుంగీ చుట్టుకునేలోగా లక్షసార్లు అనుకున్నాడు. "వాడు చదువుతున్నాడో లేదో మనకి అక్కర్లేదు. నవల్లుంటే సంసారం ఏమయినా ఫర్వాలేదు.... ఛీ... ఛీ చెప్పి చెప్పి నా నోరు పడిపోతోంది." అతడికి సాధించడంలో మంచి నేర్పుంది.

విశాలి కది ఒళ్ళుమంట. పుస్తకం దూరంగా విసిరేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది. సీరియస్‌గా వడ్డన పూర్తి చేసింది.

"మా ఆఫీసరుగారింటికి పేరంటానికి వెళ్ళలేదేం? అందరూ వచ్చారుట. నువ్వే

"ఉంటే ఏందుకేడవడం?"

"అలా ఏడిస్తే వున్నదికూడ పోతుంది."

"అంతకంటె అదృష్టాలేం పడతాయి పస ముఖాలికి."

ధ్వని....ప్రతిధ్వని; వురుములూ.... మెరుపులూ; వెక్కిరింతలూ.... వెటకారాలూ....మామూలుగానే చోటు చేసుకున్నాయి. రోజూ జరుగుతున్న కథె ఇది. చర్విత చర్వణం. ఏఒక్కరూ తగ్గరు. మాటల బాణాలూ, ఈటెలు విసురుకుంటారు. మనసుల్ని గాయపరచుకుంటారు.

ఇరుగు పొరుగు వినడానికి తప్పదేనికీ పనికిరాదు ఒకర్ని ఒకరు ఎంత ద్వేషించుకున్నా ఒకే కప్పు క్రింద కాపురం చేస్తున్నారు. తమ మధ్య బంధంగా ఓ కొడుకున్నాడు. ఆవేశాలు ఎంత చెలరేగినా తగ్గిపోతూంటాయి. లేకపోతే సంసారరథం కదలొద్దూ. ఆ తగ్గించుకోవడమే పూర్తిగా చేస్తే అదివేరే కథ.

విశాలి పెళ్ళయినప్పటినుంచీ భర్తని పరిశీలిస్తూనే వుంది. తను కోరుకునే హీరో లక్షణాలు భర్తలో కనిపించలేదు. పైగా భార్య పతివ్రత అనిపించుకోడానికి కృషి చెయ్యాలని రామానుజం ఉవాచ.

అదికలహ బీజం.

విశాలికి పుస్తకాలిష్టం. సినిమాలు రామానుజానికి కిష్టం. విశాలి నాస్తికురాలు. రామానుజం దినచర లో పూజలు ముఖ్యమైన భాగం. ఇలా వైవిధ్యాలని పెంచుకుంటూపోయి ఒకరికొకరు పజిల్స్ అయ్యారు.

తొమ్మిదిన్నరకి రామానుజం ఆఫీసుకి వెళ్ళిపోయాడు. ఇంతలో లాండ్రీ కుర్రాడు వచ్చాడు. విశాలి పద్దు చూస్తున్నది.

"విశాలీ!" మెట్ల దగ్గర్నుంచే అరచుకుంటూ వచ్చింది సంధ్య.

"రా.... ఈ పద్దు చూసేదాకా నోటికి మాత్రం తాళం వెయ్యి." నవ్వుతూ అంది.

చాకలి వెళ్ళిపోయాక విశాలి కాఫీనీళ్ళ కోసం స్టవ్ వెలిగించింది.

"ఇప్పుడెందుకే అనవసరంగా."

"నీకోసం కాదు. నేను రెండోసారి తాగలేదుగా!" విశాలి ఒంటిగంటకి గాని భోజనం చెయ్యదు. రామానుజం తొమ్మిదింటికే తినేస్తాడు.

"నీకో శుభవార్త....విశాలీ! నీ అభిమాన రచయిత్రి శివరంజని మా పక్కింటిలో నిన్నే దిగారు. నేను పరిచయం చేసేసుకున్నాను."

విశాలికి చేదు కాఫీ తియ్యగా వుంది: "ఆఁ! ఎన్నేళ్ళుంటాయి."

"ముప్ఫయిదాకా వుంటాయి. తెల్లగులాబీ పువ్వులా వుంటుంది. వాళ్ళాయన పశువు....ల డాక్టరు. తుమ్మమొద్దులా వుంటాడు."

"నువ్వందరికీ పేర్లెడతావే. మీ ఆయన కెవరయినా పెడితే."

"గంగిగోవని నేనే పెటాను....రా శివరంజనిగారి దగ్గరకెళదాం. ఇన్నాళ్ళు మీకు తెగ ఉత్తరాలు రాసిన విశాలి నా ఫ్రెండేనండోయ్ అని చెప్పేశాను. తీసుకురమ్మన్నారు!"

విశాలి ఇస్త్రీ చీర కట్టుకొని బయలుదేరింది. ప్రఖ్యాత రచయిత్రి శివరంజనిని కల్సుకోవడం అను..తిగా వుంది. శివరంజని ఇంతగా నచ్చడానికి కారణం ఆవిడ ఆశయాలు తనవీ కలపడమే కారణం.

శివరంజని ఆడది బానిస కాదంటుంది. పైగా ఆమె ప్రత్యేకత మగవాళ్ళని తిట్టిపొయ్యడం. ఆమె కథల్లోని మగవారందరూ పెళ్ళానికి దాసులే. సంసారంలో ఆమె రగిలించే విప్లవం విశాలిలాంటి పాఠకురాళ్ళకి ఎంతో ఇష్టం. ఆమె రాసిన "ఛీ....ఏం మగవాళ్ళు" "భర్త అంటే బానిస" "భర్తని వంచడం ఎలా?" మహిళా లోకంలో విపరీతమైన సంచలనాన్ని సృష్టించాయి. ఆకీర్తితో శివరంజని అలాంటి రచనలే చేస్తున్నది.

ఇద్దర్నీ సాదరంగా ఆహ్వానించింది శివరంజని.

"మనకలం స్నేహం ఈనాటితో స్వస్తి" నవ్వుతూ అన్నది విశాలి.

డ్రాయింగ్‌రూం ఆధునికంగా లేకపోయినా, చక్కగాసర్ది వుంది గది యిరుకు కావడంతో సామాను ఎక్కువున్నట్లు త స్తుంది.

శివరంజని జ్యూస్ తెచ్చియిచ్చింది.

"ఇల్లు సదుపాయంగా వుందా?" విశాలి మాటకలుపుతూ అన్నది.

"అద్దెయిళ్ళు ఎలా వుంటాయండీ! మనమే సర్దుకుపోవాలి. ఇది పల్లెటూరని తెలియగానే భయపడి పోయాను ముందర. మీరిద్దరూ వున్నారు పర్లేదు."

"వదినా" గుమ్మంలో నుంచి పదేళ్ళ కుర్రాడు "సంధ్య"ని పిలిచాడు. "అన్నయ్య రమ్మంటున్నాడు."

సంధ్య వెళ్ళి పోయింది.

"మీ సీరియల్ "విడిపోవుటయే యికమేలు" ఏం యింట్రస్టింగ్‌గా వుందండీ: రెండుసార్లు చదివినా తనివి తీరడం లేదు. భార్య తాగుడు మాన్పించడానికి మధుసూదనం పడుతున్న అవస్థలు ఫన్నీగా వున్నాయి. సంవత్సరం అయింది కనుక ..యిపోతుందని భయంగా వుంది నాకు."

"నాకూ రోజూ ఇప్పట్లో ముగించి


మహిళాలోకానికి దీపావళిపండుగ శుభాకాంక్షలు!

మా వద్ద అన్ని రకములు కొత్త స్టాకులు ఇప్పుడే వచ్చినవి.
కంజీవరం, బనారస్, ధర్మావరం, సిల్కు ప్రింటెడ్ మరియు
అన్ని రకములు కాటన్ చీరలకు

పోచంపల్లి సిల్కు అండ్ సారీస్

న్యూ మార్కెటింగ్ కాంప్లెక్సు
మంజు కేఫ్ ఎదురుగా, తిలక్ రోడ్,
హైదరాబాద్-500 001. ఫోన్ : 221851

స్పెషల్ దీపావళి తగ్గింపు 10% నుండి 40% తగ్గింపు

వెయ్యవద్దని వుత్తరాలు వస్తున్నాయి. అందుచేత మరో సంవత్సరమయినా సాగదీస్తాను" అన్నది గర్వంగా.

"మగవారు మీ నవల్లంటే భయపడిపోతున్నారండీ!"

"ఇంతకాలం పిండిబొమ్మనుకున్నారా ఆడదంటే. ప్రళయశక్తని రుజువుచేస్తున్నా. నా పుస్తకాల ప్రభావం మధ్యతరగతిమీద ఎక్కువగా వుంటుంది. కొంతమందయినా ప్రభావితులు కాకపోరు!" శివరంజని డబ్బాలోకి దిగింది.

తర్వాత కబుర్లు అలంకారాలమీద, ఫ్యాషన్ల మార్పుపైన దొర్లాయి. శివరంజని తమ ఇల్లంతాచూపించింది. అద్దె రెండొందలని రెండు మూడుసార్లు చెప్పింది.

విశాలికి ఇంటికన్న, ఆమె ధరించిన ఫారెన్ నైలక్సుశారీ నచ్చింది.

"మీ వారు కొన్నారా?"

"ఆయన కొనే ఖర్మేమిటండీ! రాయల్టీతో నేనే కొనుక్కున్నాను. మా వారికీ మధ్య రెండుసూట్లు కూడ కొన్నాను."

విశాలి మనస్సు మూల్గింది. "అదృష్టవంతురాలు."

పన్నెండున్నరకి వినాయకరావు వచ్చాడు. భర్తని విశాలికి పరిచయం చేసింది. వినాయకరావు చిన్నగా నవ్వి లోపలకి వెళ్ళిపోయాడు.

"మళ్ళీ వస్తాను....వారు భోజనానికి వచ్చారు" విశాలి లేచింది.

"ఫర్వాలేదు. కూర్చోండి. అన్నీ డైనింగ్ టేబుల్‌మీద వుంటాయి. సెల్ఫ్ సర్వీస్ యిష్టం మావారికి. నాకు ఆయన అన్ని విధాల కోపరేషన్ యిస్తారు. వారి సాయంవల్లనే నేను రచనారంగంలో రాణిస్తున్నాను. ఇద్దరు పాపలు కాన్వెంటులో చదువుకుంటున్నారు. వాళ్ళనికూడా ఆయనే చూస్తారు.... నేను రాసుకుంటూంటే."

మంత్రముగ్ధురాలిలా వింది విశాలి. తన భర్తతో పోల్చుకుంది! ఛీ ఈపాటికి ఎన్ని గంతులు వేసును? సంస్కారంలేని మనిషి.

విశాలి లేస్తూంటే బొట్టుపెట్టి "తరచుగా వస్తూండాలి" అన్నది శివరంజని తనకో శ్రోత దొరికినందుకు.

"మీరు కూడా రావాలి."

"తప్పకుండా" గేటుదాకా వచ్చి సాగనంపింది.

విశాలి వచ్చేటప్పుడు కుతూహలంగా వచ్చింది. వెళ్ళేటప్పుడు రెట్టింపు అశాంతి మూటకట్టుకుని బయలుదేరింది. శివరంజనితో పోల్చుకుంటే తన కాపురం సూర్యుడిముందు కొవ్వొత్తి. సముద్రం ముందు వాగు. మేడముందు గుడిసె.

రెండు దాటుతున్నా ఆ పూట విశాలికి ఆకలి వెయ్యడంలేదు.

ఓనెల ముందుకు జరిగింది.

ఓరోజు సాయంత్రం విశాలి, రామానుజం యుద్ధంలో వున్నారు. కారణం.... చిన్నా పెన్సిల్‌పారేశాడు. అదితెల్సి రామానుజం రెండంటించాడు. విశాలి అడ్డం పడింది. అది చివరకి భార్యాభర్తల పోట్లాటలోకి దిగింది.

"నీకు బుద్ధిఏడిస్తే వాడికి వచ్చును."

"నాకు లేదని చెబుతూనే వున్నారు. పోనీ మీరయినా నేర్పవచ్చు కదా!"

"ఆడముండలా యింట్లో కూర్చుని అన్నీ నేర్పుతాను."

"మనికి బయట యింకా ఘనకార్యాలున్నాయా? పెళ్ళాం పిల్లలుతప్ప అన్నీ ముఖ్యమయినవే."

సరిగ్గా యిలాంటి పరిస్థితిలో శివరంజని వచ్చేసింది. విశాలి నవ్వు పులుముకుని "రండి....రండి" అంటూ ఆహ్వానించింది.

రామానుజం సణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

ఏడవలేక నవ్వింది. విశాలి. తన సంసారం పరిస్థితి శివరంజనికి తెలిసిపోవడం ఎంతో అవమానంగా, తలకొట్టేసినట్లుంది.

"మాకివే కాలక్షేపాలు. అంతకంటె ఏముంది?" చిన్నా ముఖం తుడిచి కాసిని బఠానీలు వాడి జేబులోపోసి ఆడుకోడానికి పంపేసింది విశాలి.

శివరంజని విసురుకుంటూ కూర్చుంది. కుర్చీలోజార్లబడి స్లిప్పర్స్ చప్పుడుచేస్తూ "మీ ఆయన కూడ మేకవన్నె పులా యేమిటి అనడిగింది."

విశాలి తలూపింది.

"వీళ్ళ వీరత్వమంతా పెళ్ళాలమీద స్వారీ చెయ్యడమే. ఏ పరిస్థితిలోను వీళ్ళు ఎదగరు. ఇలా గానుగెద్దుల్లా పడివుంటారు"

సమయం వచ్చింది కనుక విశాలి తన కష్టాలన్నీ చెప్పుకుంది.

"మీరేం చదివారు?"

"బియ్యే పాసయ్యాను."

"ఇలా భర్తచేత చివాట్లు తినడం మీకిష్టమా?"

".... .... ...."

"మీరు అణగిమణగి వుంటే మీ విలువ


Grams : DEVI
P. NO. 885

మా ఖాతాదారులకు
దీపావళి
శుభాకాంక్షలతో !




అన్ని పట్టణములలో
డీలర్లు కలరు

బ్రాంచి :
దేవి గోల్డు షోరూం,
కింగ్‌వే సెంటర్.
సికింద్రాబాద్-3


Vijaya/MPM

తెలియదు తిరుగుబాటు చెయ్యండి."

"ఎలా?"

"ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడగలిగే ఉద్యోగం చెయ్యండి."

"అదంత సులభమా?"

"మా అన్నయ్యకి రాసి నేను ఇప్పిస్తాను. మీ కిష్టమేనా? మీవార్నిఅడగాలా?"

"అవసరంలేదు. వస్తే జేరిపోతాను."

"ఇవాళే ఉత్తరం పంపిస్తాను. గుడ్. మీ ధైర్యానికి అభినందిస్తున్నా."

శివరంజని వెళ్ళిపోయింది. విశాలి మనస్సు దూది పింజెలా వుంది. ఎండలో తిరిగి వచ్చాక ఏ. సి లో కూర్చున్నట్లు వుంది. శీతాకాలం చలిమంట కాగుతున్నట్లుంది.

"ఈ దెబ్బతో బుద్ధి వస్తుంది!" కసిగా అనుకుంది విశాలి.

* * *

లోపలనుంచి కేకలు వినిపిస్తున్నాయి. హాల్లోనే విశాలిఆగిపోయింది.బెడ్రూంలో దృశ్యం..........

"నేను లేనప్పుడు ఎందుకు వస్తున్నాడు రాజేంద్ర?" వినాయకరావు కోపంతో వూగిపోతున్నాడు. నల్లటి ముఖం మండుతున్న బొగ్గులా వుంది.

"చెప్పాను కదండీ.....పుస్తకం గురించి వచ్చాడని"

"కొబ్బరిచెట్టు దూడగడ్డికోసం ఎక్కాడు....ఆ....బాగుంది. బెడ్రూంలో పరాయి మగాడితో సాహితీ చర్చ!శభాష్.. వాడు ఎర్రగా. బుర్రగా వున్నాడు. నీ మనసు చలించింది పడకగదిలోకి పిలుచుకుపోయావు [illegible] శృంగార లీలలు [illegible] జరిగిపోను...."

"అన్యాయంగా మాట్లాడకండి" శివరంజని కంఠం బావిలోంచి వచ్చినట్లుంది.

## విడాకులు

ఒక స్థూలకాయురాలు. తన బక్కచిక్కిన భర్తమీద విడాకుల దావావేసింది.

జడ్జి : అతడు నిన్నేం చేశాడు?"

ఆమె : నా తలమీద గాజుగ్లాసు విసిరి వేశాడు.

జడ్జి ? మరి దానికి క్షమాపణ చెప్పలేదా?

ఆమె : అతడికా అవకాశం లభించలేదండి. అతడికి స్పృహ వచ్చేలోగానే ఏంబ్యులెన్సు కారువచ్చి ఆసుపత్రికి తీసుకుపోయింది.

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

"మీరు పడకగదిలో వుండగా నేను రావడం అన్యాయం....అంతేనా."

"కామెర్లవాడికి అంతా పచ్చగా కనిపిస్తుంది. మీ అనుమానం....అంతే"


"నీ నవలా పాండిత్యం నాదగ్గర ఒలకబోస్తున్నావా? ఎవరితో మాట్లాడుతున్నావో గుర్తుంచుకుని మాట్లాడు రచయిత్రీ" గర్జించాడు.

"పుస్తకంకోసం నేను లోపలికి వచ్చాను. నా కూడా వచ్చారు రాజేంద్ర గారు. ఆయన పెద్దమనిషి. ఆయన్ని అనుమానించడం అనుచితం."

"చేసిన వెధవపనికి చావక నాకేనీతులు చెబుతావా?" వినాయకరావు భార్యని జడ పుచ్చుకుని లాగి చెంపలు వాయించాడు. కాలితో తన్నాడు. చెప్పు తీసుకుని అందిన చోటల్లా కొట్టసాగాడు.

ఇది చూసి పిల్లలు ఏడుస్తున్నారు.

"సానిదాని వేషాలు నా దగ్గర కుదరవు. ఇలాంటి సంఘటన మరోటి కనబడితే ఆరోజు నిన్ను సమాధి చేసేస్తాను." వినాయకరావు ఆవేశంగా రొప్పుతున్నాడు.




శివరంజని చాప చుట్టలా పడిపోయింది. ఒళ్ళంతా రక్తం కారుతోంది. వినాయకరావు సిగరెట్ వెల్గించి "నీ ప్రవర్తన గురించి రేపే మీ అన్నయ్యకు వుత్తరం రాస్తాను. చెల్లెమ్మ తప్పుకేం సంజాయిషీ యిస్తాడో" అన్నాడు.

"గోరంతదాన్ని కొండంత చెయ్యకండి....మీ కిష్టం లేకపోతే ఆయన్ని రావద్దని చెబుతాను....నలుగురిలో నన్ను నవ్వులపాలు చెయ్యకండి."

"అంటే నీ తప్పులని గుడ్డి వెధవలా చూడకుండా వుండాలంటావ్" వినాయకరావు శివరంజనిని గోడకు అదిమి కొట్టసాగేడు.

ఆ దెబ్బలకి విశాలి హడలిపోయింది. వేగిరం లోపలకెళ్ళి అడ్డుపడింది. విశాలిని చూసి వినాయకరావు మరీ చిందులు తొక్కాడు.

"నీ వెధవ్వేషాలు నా దగ్గర సాగవు. ఈ రోజునుంచి గుమ్మం దిగావా చంపేస్తాను." అంటూ విశాలివైపు తిరిగి "ఏమండీ ఇది చేసిన పని ఏ మగాడయినా హర్షిస్తాడా? ఇంకా సమర్ధిస్తోంది చూడండి" చెప్పాడు.

"భోగం కొంపలచుట్టూ మనం తిరిగి రావచ్చు. నేను ఎవరితోనైనా మాట్లాడితే మైలపడిపోతాను"- విశాలి రావడంతో శివరంజనికి పిచ్చెక్కిపోయింది.

"నీకింకా నోరు లేస్తోంది" బూటుతో తొడలమీద తన్నాడు. వెల్లకిలాపడింది. లేవదీసి నడుంవంచి గుద్దేశాడు.

శివరంజని శవంలా పడిపోయింది.

"నోరు లేచిందా చంపేశానే! వెధవ రాతలు రాసి గొప్పదానివయిపోయావనుకుంటున్నావు. కబడ్దార్....రక్తం తాగుతాను జాగ్రత్త."

వినాయకరావు అరచుకుంటూ బయటికి వెళ్ళిపోయాడు. శివరంజనికి మొదుగు కొట్టినందుకేం బాధలేదు....కాపురం ప్రారంభం నుంచీ ఈ శిక్షలకి అలవాటు పడిపోయింది. విశాలి రావడమే బాధకి కారణం.

ఇద్దరూ కాస్సేపు మాట్లాడుకోలేదు. అర్ధరాత్రి అడవిలో కనిపించే నిశ్శబ్దం. పాడుబడిన కోటలో పగలు కనిపించే నిశ్శబ్దం.

"నాకు సూచించిన పరిష్కారానికి మీ రెందుకు ప్రయత్నించరు?" విశాలి అడిగింది. వినాయకరావు ముందు తన భర్త దేవుడుగా కనిపిస్తున్నాడు.

శివరంజని ఏడుస్తోంది.

విశాలి సూట్కేసుతో బయలుదేరింది. కర్నూలు కాదు- ఇంటికి.